# బుల్లితెర అరుంధతి



'అరుంధతి' పేరుతో జీ టీవీలో ఓ మెగా సీరియల్ మొదలైంది. ఈ నెల 24న మొదలైన ఈ సీరియల్ సోమవారం నుంచి శుక్రవారం వరకూ ప్రతి రోజూ రాత్రి ఏడున్నర గంటలకు ప్రసారమవుతుంది. బుల్లితెర అందాల రాణి మౌనిక, సెల్వరాజ్ ఇందులో ప్రధాన జంటగా నటించారు. వైజాగ్ ప్రసాద్ ముఖ్యపాత్రను పోషించారు. జీటీవీ ప్రతినిధులు సీరియల్ గురించి వివరిస్తూ –''ప్రేమకు నిలువుటద్దంగా నిలిచే మెగా డైలీ సీరియల్ ఇది. రెండు జన్మల ప్రేమకథలతో ఎన్నో సినిమాలు వచ్చాయి. వాటిని ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. ఆ కోవకే చెందిన ఈ సీరియల్ కూడా కచ్చితంగా ప్రేక్షకాదరణ పొందుతుందనే నమ్మకం ఉంది. సంగీత దర్శకుడు అనూప్, నేపథ్యగాయని నిత్యశ్రీ, కొరియోగ్రాఫర్ ప్రేమ్‌రక్షిత్ ఈ సీరియల్‌కు పని చేయడం విశేషం'' అని చెప్పారు.